# మిడ్‌నైట్ ఛానెల్

''చీర కొంటానన్నారు, మాట తప్పిస్తున్నారు. మీతో అసలు మాట్లాడను ...'' అన్నది బుంగమూతి పెట్టి వనజ.

''ఓ, తప్పకుండా కొంటాను డియర్... నాతో మాట్లాడ నంటావా? ఇప్పుడు మాట్లాడుకునే టైమా? హాయిగా ఎంజాయ్ చేద్దాం ...'' ఆమె బుగ్గల్ని పెదాలతో అందుకుంటూ అన్నాడు కృష్ణమూర్తి.

''ఎంజాయ్ చేయటానికి మీకు మూడ్ వున్నా నాకు లేదు. చీర సంగతి తేల్చండి ముందు'' అన్నది వనజ.

ఈసారి వనజ పెదాలమీద ముద్దు ముద్రవేసి, ''వచ్చే నెల గ్యారంటీగా కొంటాను, సరేనా?'' అన్నాడు కృష్ణమూర్తి.

''అలా అని గోడమీద రాసుకొంటాను.''

''నమ్మకం ప్రేమకు నిదర్శనం. నన్ను నమ్మలేవా?''

''నమ్మాను కాబట్టే నా సర్వస్వం అర్పించుకుని, తాళి కట్టకపోయినా మీతోనే ఉండిపోయాను. అందుకే నన్ను చిన్నచూపు చూస్తున్నారు'' నిష్ఠూరంగా అంది వనజ.

ఆమె నడుము దగ్గరున్న వంపుమీద వేలితో రాస్తూ, ''అదే వద్దనేది. నువ్వు తాళి కట్టిన నా భార్యకన్నా ఎక్కువని ఎన్నిసార్లు చెప్పాను? మళ్లీ ఆమాట అనొద్దు'' అన్నాడు కృష్ణమూర్తి.

వనజ అతని ఒళ్లో కూచుని అతని మెడ చుట్టూ చేతులు వేసింది. అతని ఉఛ్వాస నిశ్వాసాలు వెచ్చగా ఆమె ముఖానికి తగిలి గిలిగింతలు పెడుతున్నాయి. ఆమె శరీరవీణ మీద స్వరాలు పలికిస్తున్నాడు కృష్ణమూర్తి.

''వారానికొక్కరోజు ఇంటికొస్తారు. అదీ ఆదివారం రోజు. నాకేదైనా కొని పెట్టాలన్నా షాపులకు సెలవు. ఇక జన్మకి నాకు కొనివ్వరు... నేనేమైనా నగలు అడిగానా, నజరానాలు కోరానా, కేవలం ఓ పట్టుచీర - అంతేకదా! ... ప్రియురాలికి ఆమాత్రం కొనివ్వలేరు కానీ ... ఊ ... నన్ను తాకకండి... అదిగో ఎక్కడెక్కడో ముట్టుకొంటున్నారు ... అసలు, మీకీ రాత్రి ఉపవాసం పెడితేగాని దారికి రారు. రాగానే అందాలన్నీ పరచి ఒళ్లో వాలిపోతుంటే వడ్డించిన విస్తర్లా నన్నారగించి వెళ్లిపోతున్నారు. మళ్లీ వారం రోజుల తర్వాత దర్శనం! ఈ వారం రోజులపాటు నేనేమైపోతున్నానో, ఎంత విరహంతో వేగిపోతున్నానో మీకక్కర్లేదు...''

''బాబోయ్, వదిలెయ్యి బాలామణీ! మూడ్ కాస్తా అవుట్!''

''ఇంతకీ తక్కిన ఆరురోజులు మీ ఇంట్లోనే అంటే మీ ధర్మపత్నితోనే వుంటున్నారా?...నాకు డౌటే!''

''డౌటేం అక్కర్లేదు. తక్కిన ఆరురోజుల్లోను నా భార్యతో మా ఇంట్లో వుండేది- ఒకరోజో, ఒక పూటో- అంతే! తక్కిన ఐదు రోజులు క్యాంపుల్లోనే వుంటాను. నా బిజినెస్ అలాంటిది!''

''అయితే ఈరోజు కూడా క్యాంపు వెళ్లండి... పట్టుచీర తెచ్చే వరకు పక్కలోకొచ్చేది లేదు.''

''పోనీ నేనే నీ పక్కలోకి వస్తాను. అడ్జస్టయిపోదాం...''

''ఎలాగోలా మీ అవసరం తీరిపోతే చాలు... తప్పేదేముందీ?''

కృష్ణమూర్తి ఆమె గుండెల మీద ముద్దు పెట్టుకున్నాడు. వనజ అతని గుండెల్లో గువ్వలా ఒదిగిపోయింది.

ooo

రాధ అతని గుండెల్లో గువ్వలా ఒదిగిపోయింది.


కృష్ణమూర్తి ఆమె పొదివి పట్టుకుని, ''నువ్వు నాకిది కావాలని ఎన్నడూ అడగవేం?'' అన్నాడు ఆమె చుబుకం మీద ముద్దుపెట్టుకుంటూ.

''మీరే నా స్వంతమైనపుడు నాకు వేరే ఏం కావాలి చెప్పండి! భార్యగా భర్తకు సేవలు చేసుకొని తరించటం కన్న భారతస్త్రీ మరేమీ కోరుకోదు. మీరు నాకన్నీ ఇచ్చారు. మీరు తప్ప నాకేమీ వద్దండీ! ప్రతినిత్యం- కనీసం రాత్రికైనా- మీ దర్శనభాగ్యం కలిగిస్తే అంతకన్న నేను కోరేది ఏమీ వుండదు. భర్త హృదయంలో భార్యకు తప్ప మరో స్త్రీకి స్థానముండకూడదు... మీరు వారానికోసారి మెరుపులా మెరిసి కనుమరుగైపోతున్నారు చూడండి- అదే నాకు నచ్చని అంశం!'' రాధ అతని కౌగిట్లో కరిగిపోతూ చెప్పింది!

''ఏం చెయ్యను రాధా? నాకు ఆరురోజులు వరసగా క్యాంపులుంటాయని నీకు తెలుసు కదా!... సోమవారం ఒక్క రోజైనా నేను నీ కోసమని క్యాంపులు కేన్సిల్ చేసుకుని ఇంట్లో వుండిపోతున్నాను. నిజానికి ఈరోజు కూడా చేతినిండా పని వుంటుంది- చేస్తే! కానీ వారానికొక్కసారైనా నీ కోసం కేటాయించకపోతే, నీకు అన్యాయం చేసినవాడ్నవుతాను ... నాకది ఇష్టం లేదు...'' ఆమెను మంచం దగ్గరకు నడిపించుకుంటూ వెళ్లాడు కృష్ణ

# ఆరుగురు ప్రియురాళ్ళు

బొమ్మిడి అబ్బారావు



మూర్తి.

''ఏమండీ, ఒక్కదాన్ని, ఆరు రోజుల పాటు ఒంటరిగా వుండాలంటే భయం భయంగా వుంటుందండీ! మీరు రోజూ పగలు క్యాంపులు తిరిగినా రాత్రి ఏదో టైంకి మనింటికి వచ్చేస్తే నాకు ఊరటగా వుంటుందండీ! మిమ్మల్ని ఆరురోజులపాటు చూడకుండా వుండలేక పోతున్నానండీ...'' బేలగా అన్నది రాధ.

''ఇకమీదట కేంపులు తగ్గించుకోవటానికి ప్రయత్నిస్తాను ... సరేనా?.. ఇంకా లైటెందుకు? తీసెయ్యనా?''

''మీ ఇష్టం...'' చెప్పింది రాధ.

కృష్ణమూర్తి రాధ వెన్ను ఆప్యాయంగా నిమిరాడు.

ooo

కృష్ణమూర్తి విజయ వెన్ను ఆప్యాయంగా నిమిరాడు.

''ఎందుకు భయం? నేనున్నాగా!'' అన్నాడు ధైర్యం చెపుతూ.

విజయ అతనివంక బేలగా చూసి, ''మీకేం మగ మహారాజులు. బయట తిరిగి తిరిగి వారం రోజుల తర్వాత వస్తారు. వారం రోజుల పాటు మిమ్మల్నే స్మరించుకొంటూ ఎదురుచూడటం ఎంత కష్టమో మీరు ఆడదానిగా పుట్టి వుంటే తెలిసేది'' అన్నది.

కృష్ణమూర్తి ఆమె ముఖమంతా ముద్దులతో నింపేశాడు. ఆమె శరీరం మీద అచ్ఛాదనలు ఒకటొకటి తొలగిస్తూ, ఆమె మెత్తని అందాల్ని స్పృశిస్తూ ఆమెతో ఆడుకుంటున్నాడు.

''నీ అందాలు రోజురోజుకి బింకంగా తయారవుతున్నాయి సుమా! ఏం వేసి పెంచుతున్నా వోయ్...'' అంటూ చిన్నగా ఎక్కడో మీటాడు. ఆమెలో ఒక్కసారిగా జలదరింపు. ఏదో తీయని హాయి ఒళ్ళంతా పాకింది. మధురమైన క్షణాలకి ప్రారంభోత్సవం చేస్తున్నాడతను.



## ఏర్‌పోర్ట్‌లోనే అంతా!

***సి**నీ తారలకి ప్రతి ఏడూ వాళ్ల పదహారో జన్మదినోత్సవాన్ని వేడుకగా చేసుకోవడం మహా సరదా. మనీషా కొయిరాలా కూడా అదే కోవలోకే చేరింది. సప్త సముద్రాలూ దాటేసి ఎక్కడో జన్మదిన వేడుకలు చేసుకుందాం లెమ్మని ఝుమ్మంటూ తల్లి సుష్మతో, బాయ్ ఫ్రెండ్ హుస్సేన్‌తో ఓ వారం ప్రపంచం చుట్టొద్దామని బయలు దేరారు. తీరా న్యూయార్క్ ఏర్‌పోర్ట్‌లో దెబ్బ కొట్టేసింది. కారణం మనీషా పాస్‌పోర్ట్ గట్రా ముంబైలో మిస్ అయిపోయాయి. ఇంక చేసేది లేక బర్త్‌డే సందడి ఏర్‌పోర్ట్‌లో చేసేసిందట.*

విజయ అతని చెంపమీద సుతారంగా కొట్టి, ''నేను అడిగేదేమిటి, మీరు చేస్తున్న పనేమిటి?'' అనడిగింది చిరుకోపంగా.

''ఫరవాలేదు, చెప్పవోయ్- నా చెవులు ఖాళీగానే వున్నాయి, చేతులే ఖాళీగా లేవుగాని!''

''ఇంకెన్నిసార్లు చెప్పను స్వామీ- ఆ... ఏమిటలా కొరుకుతారు?... అంతా మోటు సరసం!... ఇంతకీ మన పెళ్ళెప్పుడో చెప్పండి! ఏవేవో మాయ మాటలు చెప్పి మావాళ్ల దగ్గర్నుంచి లేపుకు వచ్చేసారు. పెళ్లెప్పుడని అడిగితే ఇదిగో, రేపు, ఎల్లుండి అంటూ మీ పబ్బం మాత్రం గడిపేసుకుంటున్నారు ... ఈరోజు మన పెళ్లి సంగతి తేల్చేవరకు మీరు నన్ను ముట్టుకోవటానికి వీల్లేదు'' చెప్పింది విజయ.

''నిన్నింకా ముట్టుకోకుండానే ఇంత దూరం వచ్చానా? ... లైటు తీసేద్దాం ... ఆ విషయాలన్నీ కాసేపయినాక తీరిగ్గా మాట్లాడుకోకూడదా? విలువైన క్షణాల్ని మాటలతో వేస్ట్ చేయటమెందుకు చెప్పు...?!''

''ఇలాంటి మాటలతోను, మీ కొంటె చేష్టలతోను నాలో అగ్ని రగిల్చి, మీ పనయిపోయాక గుర్రుపెట్టి నిద్రపోతారు, ఇక మనం మాట్లాడుకునేది ఎప్పుడు? ...''

''పనయిపోయాక ఎక్కడికి పారిపోతానోయ్ విజ్జీ! పోనీ లైట్ వుంచేద్దాంలే... నీ అందాల్ని వెలుతురులో చూసి చాలా కాలమైంది...''

''అబ్బ, ఆశ దోశ అప్పడం వడ! మీకు బాగానే వుంటుంది. నేనే సిగ్గుతో చచ్చిపోతాను. అసలే మీరు అంగాంగ వర్ణనం చేస్తూ నానా అల్లరి చేస్తారు. లైట్ తీసేస్తున్నా!''

''ఆల్‌రైట్! చీకటైనా నాకన్నీ కనిపిస్తాయి. నీ బాడీలో ఎక్కడ ఏ ఎత్తు పల్లాలున్నాయో నాకు తెలియకపోతే కదా!...''

''ఏమండీ, రోజా మీతో ఇలా మీ పక్కనే మిమ్మల్ని అంటిపెట్టుకుని వుండాలని వుంటుంది. మీరేమో రోజుల తరబడి బయటే తిరుగుతారు..''

''మరేం చెయ్యను? ఉద్యోగధర్మం! ఉద్యోగం పురుషలక్షణం కదా! ... నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకోవాలంటే నేనిలా బయట తిరిగి సంపాదించాలి కదా!...''

''నాకు రవ్వల నెక్లెస్ కొంటానన్నారు కదా... అబ్బ, ఏమిటది? నన్ను బతకనివ్వరా ఏం?...''

''ఏం బావుండలేదా, చెప్పు డైరెక్షన్ మారుస్తాను ... ఇప్పుడెలా వుంది? ఓకేనా! రైట్, ప్రొసీడ్ ...''

ఆ తర్వాత ఆమె ఇక మాట్లాడలేదు. అతని శృంగార చేష్టలకి పరవశించిపోతూ అతని తలను గట్టిగా పట్టుకుని తన గుండెలకు అదుముకుంది విజయ.

OOO

అతని తలను గట్టిగా పట్టుకుని తన గుండెలకు అదుముకుంది వసుధ.

''మీ కౌగిట్లో కలకాలం ఇలాగే వుండిపోయే వరం ప్రసాదించండి, చాలు!'' అన్నది.

కృష్ణమూర్తి సమ్మోహనకరంగా నవ్వాడు.

''దానికేం భాగ్యం? నా తనువు నీది. నా మనసు నీది. నీకే నీకే అంకితం!'' అన్నాడు.

''ఓహో, భావకవిత్వం వెల్లువలా ఉరుకుతోందే!''

''నేను మాత్రం వెల్లువలా, సుడిగాలిలా ఉరికి నిన్ను అల్లుకు పోవటం లేదా?''

''కబుర్లు చెప్పమంటే మీ తర్వాతే! వారం రోజుల పాటు దర్శనాలుండవు. ఇప్పుడు వారం రోజుల సుఖాన్ని వడ్డీతో సహా రాబట్టుకుంటారు ...!'' నిష్ఠూరంగా అంది వసుధ.

''అంటే నేను సుఖపడటమే గాని నిన్ను సుఖపెట్టడం లేదా?... ఇదేమిటోయ్, ఇలా నున్నగా జారిపోతున్నావు? ఒళ్లంతా మీగడతో నలుగు పెట్టుకుని స్నానం చేశారేమిటి? మృదువుగా జారుడు బండమీది నుంచి జర్రున జారిపోతున్నట్టు భలే సరదాగా వుందిలే!''

''అదిగో- నన్ను పొగిడేసి నోరెత్తకుండా చెయ్యటంలో మాత్రం ఎక్స్‌పర్టు! వారం రోజులపాటు బయట తిరిగేటంత రాచకార్యాలే ముంటాయని అడుగుతున్నాను. సరిగా బుధవారమే తప్ప మరో రోజు ఇంటికి రాకూడదా?''

''నాకు బుధవారమే ఆఫ్! తక్కిన ఆరు రోజులు ఉద్యోగ బాధ్యతల మీద తిరగాల్సిందే. మరి మనం పిల్లాపాపలతో, దర్జాగా బతకాలంటే దండిగా సంపాదించుకోవాలి కదా!...''

''ఛీ, పొండి! నాకు సిగ్గేస్తుంది.''

''సిగ్గెందుకు? లైటు తీసేశాముగా!''

''ఛీ, ఎంతసేపూ మీకు ఆ ధ్యాసే!''

''అమ్మమ్మ, దీన్నంత తేలిగ్గా తీసిపారెయ్యకు. నీకు చక్కటి బాబు కావాలంటే మరి, మనిద్దరం కలిసి ఇలా పక్కమీద మనవంతు కృషి చెయ్యాలి కదా! కష్టపడి వ్యవసాయం చేస్తేనే కదా, పసిడి పంటలు పండేది...''

చేత్తో అతని బుగ్గను సుతారంగా పొడిచింది వసుధ.

''ఈ మాటలతోనే నన్ను పడగొట్టేసి లేపుకొచ్చేశారు. పెళ్లి ఎప్పుడంటే తేల్చరు...''

''చూడు వసుధా డియర్... పెళ్లయిపోతే మనిద్దరం భార్యాభర్తలమయిపోతాం. అప్పుడు థ్రిల్ ఏముంటుంది సరసంలో! అంతా రొటీన్. ఇప్పుడో ..! పెళ్లి కాకుండా దొంగచాటుగా అనుభవించే సుఖంలో ఎంత థ్రిల్, ఎంత మజా, ఎంత ఇదీ, ఎంత అదీ...''

అప్పటికే అతని చర్యలకు ఆమెలో నిట్టూర్పులు మొదలై మాటలు ఆగిపోయాయి. శరీరం, మనసు గాలిలో తేలిపోతున్నాయి.

''అబ్బ, ఏమిటింత దూకుడు?... మీకే చెప్పేది!''

ఆమె కళ్లు అరమోడ్పులయ్యాయి.

OOO

రజని కళ్లు అరమోడ్పులయ్యాయి.

కృష్ణమూర్తి బిగి కౌగిల్లో నలిగిపోతూ అతని చేతుల్లో మైనం ముద్దలా అతని కనుగుణంగా కదులుతోంది.

''నువ్వు నాకు నచ్చావు రజనీ! ఎలాంటి షరతులు, డిమాండ్లు లేకుండానే నాపట్ల అపారమైన ప్రేమ చూపిస్తావు. రాగానే అందాల్ని ఆరబోసి విందారగించమంటావు. ఐ లవ్ యూ సోమచ్!'' కృష్ణమూర్తి ఆమె అందాల్ని జుర్రుకుంటూ మాట జారాడు.

రజని వెంటనే రియాక్టయింది.

''అంటే... నేనుగాక ఎవరైనా మీకు షరతులు విధిస్తున్నారా? దేనికోసమైనా డిమాండ్ చేస్తున్నారా?... ముందీ సంగతి తేల్చండి. ఆ తర్వాత మాత్రమే నన్ను ముట్టుకోండి'' అంది.

కృష్ణమూర్తి నాలిక్కరచుకున్నాడు.

''నువ్వు తప్పు నాకెవరున్నారు డియర్... కేంపులన్నీ కేన్సిల్ చేసుకుని నీ ముందు వాలిపోయాను. ఇప్పుడు నీమీద వాలిపోతున్నాను...''

''అదేం కుదరదు. గురువారం తప్ప తక్కిన ఆరు రోజులు దొరగారికి తీరిక దొరకనంత రాచ కార్యమేమిటో, ఇప్పుడే తేలిపోవాలి...''

''నీ కన్నీ వివరంగా చెప్తానుగా! విలువైన మధుర క్షణాలు కరిగిపోతున్నాయి...''

కృష్ణమూర్తి రజని శరీరంపై పట్టు సాధించాడు.

ooo

కృష్ణమూర్తి సుమ శరీరంపై పట్టు సాధించాడు.

ఆమె మధురమైన బాధతో నిట్టూర్పులు విడుస్తోంది.

## దక్షిణాదికి నో!

**కొం**త కాలంగా దక్షిణాదిన ఓ మెరుపు మెరిపిస్తున్న అంజలా జవేరి, తాజాగా ఓ దక్షిణాది చిత్రాన్ని తిరస్కరించింది. ప్రొడ్యూసర్ ఎంత పెద్దమొత్తం ఇచ్చి అయినా బుక్ చేయించుకుందామని చూసినా ససేమిరా అంది. కారణం ఏంటో కాస్త చెప్పొచ్చుగా అంటే– దక్షిణాదిన చేసీచేసీ అలసిపోయా. మొదట్లో డబ్బు కోసం చేశా, దాంతో నా కెరీర్ దెబ్బతింది. ఇక నా చూపులూ, కైపులూ అన్నీ హిందీ వైపే. అని ఓ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది.



కృష్ణమూర్తి, ఆమెను ఎక్కడ తాకితే పులకింత రేగుతాయో అక్కడ స్పృశిస్తూ ఆమెను మరింత రెచ్చగొట్టాడు.

''ప్లీజ్, కృష్ణా... ఇంకా నన్ను ఎందుకు చంపుకు తింటారు? కమాన్ డియర్...'' అతని వీపుమీద చేతులు వేసి అసహనంగా అన్నది సుమ.

మరి ఇంతసేపు శుక్రవారం తప్ప తక్కిన ఆరు రోజులు దేని దగ్గరకు పోయి వస్తున్నారని నిలదీసి అడిగావు కదా... సమాధానం చెప్పనా?'' కృష్ణమూర్తి అడిగాడు.

''వద్దు, వద్దు ... ఇక మీదట మళ్లీ అడిగితే నన్ను చంపెయ్యి. రా కృష్ణా ... నన్ను పిచ్చెత్తించి వినోదం చూస్తున్నావా! ... కమాన్ ...'' పిచ్చిగా కలవరిస్తోంది సుమ.

మరో నిమిషం పోతే, అరేయ్ ఒరేయ్ అని సంబోధించేలా వుందనిపించింది కృష్ణమూర్తికి.

నవ్వుకుంటూ ఆమెను తనలో లీనం చేసుకున్నాడు కృష్ణమూర్తి.

ooo

నవ్వుకుంటూ లతను తనలో లీనం చేసుకున్నాడు కృష్ణమూర్తి.

వేడి చల్లారాక, అంతవరకు శరీరాన్ని ప్రభంజనంలా చుట్టి ప్రకంపనాలు పుట్టించిన కోరికకూడా చల్లారింది.

''శనివారం తప్ప తక్కిన ఆరురోజుల్లో మీరెప్పుడు కూడా నా మొహం చూడకపోవటానికి నేనేం పాపం చేశాను, చెప్పండి!'' అన్నది లత- కృష్ణమూర్తి గుండెల మీది చెమటను కొంగుతో తుడుస్తూ.


''పాపం నువ్వు కాదు- నేను చేశాను! అందుకే నీతో సుఖం వారానికొక్కరోజే రాశాడా దేవుడు'' విచారంగా అన్నాడు కృష్ణమూర్తి.


''దేవుడినెందుకు నిందిస్తారు? రావటం, పోవటం మీ చేతుల్లోనే వుంది. తక్కిన రోజుల్లో వస్తారు కదూ, ఇకపైన!'' లాలనగా అడిగింది లత.

''సారీ డియర్, ఉద్యోగబాధ్యతలు నా కాళ్లు చేతులు కట్టేస్తున్నాయి ... అందుకే వారానికొక్క రోజు మాత్రమే మీతో గడపగలుగుతున్నాను... సరే, లైటు తీసేస్తున్నాను...'' కొంటెగా నవ్వాడు కృష్ణమూర్తి.

''అదేమిటి, ఐదు నిమిషాలు కూడా కాలేదు ...!?'' అంటున్న లత పెదాల్ని తన పెదాలతో మూసేశాడు కృష్ణమూర్తి.

ooo






మంగళవారం లత మీదికి మళ్లీ మనసు లాగింది కృష్ణమూర్తికి. ఆరోజు నిజానికి విజయ కోసం కేటాయించినదైనప్పటికీ, లతమీది వ్యామోహం అతన్ని లత ఇంటికే లాక్కుపోయింది.

తలుపు తట్టడానికి చాచిన చెయ్యి గాల్లోనే ఆగిపోయింది.

లోపల్నుంచి వినిపిస్తున్న మాటలు విని నిశ్చేష్టుడై నిల్చుండిపోయాడు కృష్ణమూర్తి.

''శనివారం తప్ప, తక్కిన ఆరురోజులు యధేచ్ఛగా నువ్విక్కడికి వచ్చి వెళ్లొచ్చు. శనివారం ఆ కృష్ణమూర్తి గాడొస్తాడు. రావటం ఆలస్యం, అల్లుకుపోతాడు చొంగ కార్చుకుంటూ.'' మొన్న అనుమానం నివృత్తి చేసుకోవటానికి అడిగాను, శనివారం తప్ప మరోరోజు రానన్నాడు- రాడు కూడా! ఇన్నాళ్ల నుంచి చూస్తున్నాను కదా!...

''అబ్బ, ఏమిటా తొందర? ... నేనెక్కడి పోతాను రాజా ... ఇష్ ... లైటు... తీసెయ్యి... లైటుంటే నాకు సిగ్గుబాబూ! ...'' లత మాటలు వింటున్నకొద్దీ కోపంతో, కసితో, ప్రతీకారవాంఛతో కృష్ణమూర్తి నిలువెల్లా ఊగిపోయాడు.

ఆ క్షణంలో లతని, ఆమె ప్రియుడ్ని బయటకు లాగి, నరికి పారెయ్యాలనుకున్నాడు. కాని అంతలోనే అతనిలో వివేకం తలెత్తింది.

తను లతకు భర్త కాదు. ఆమె తాళి కట్టిన భార్య కాదు. కాకపోతే ఆమెను పోషిస్తున్నాడు. అందుగ్గాను ఓ రోజంతా ఆమెతో సుఖాన్ని పంచుకుంటున్నాడు. ఆనందాన్ని జుర్రుకుంటున్నాడు. భార్య దగ్గర దొరకని విపరీత సరదాలను తీర్చుకొంటున్నాడు. వయసులో ఉన్న లత, ఒకసారి పురుషసంపర్కాని కలవాటు పడ్డాక రోజుల తరబడి నిగ్రహంతో ఎందుకుంటుంది? అందుకే తనులేని ఆరురోజులు మరో సెక్స్ పార్ట్నర్‌ని ఎన్నుకుంది.

కృష్ణమూర్తి ఆవేశం చప్పుగా చల్లారిపోయింది. అతనికి లతమీద విరక్తి కలిగింది. వెంటనే అక్కడ్నుంచి వెనుతిరిగాడు. తన ఇంటికి వెళ్లాలనుకున్న వాడల్లా స్కూటర్నిమళ్లించి సుమ ఇంటికి వెళ్లాడు.

బయట మగాళ్లు ధరించే చెప్పులు దర్శనమిచ్చాయి. లోపల్నుంచి సుమ కిలకిలలు వినిపించాయి. దాంతోబాటు శృతికలిపిన మగాడి నవ్వు. పరిస్థితి అర్థమైపోయింది కృష్ణమూర్తికి.

వెంటనే రజని ఇంటికి స్కూటర్ని పోనిచ్చాడు.

సరిగ్గా అప్పుడే రజని ఇంట్లోంచి ఓ యువకుడు బయటికొచ్చాడు. బయట ఆటో ఆగివుంది. దాంట్లో ఎక్కాడు. గుమ్మం దాకా వచ్చిన రజని అతనికి నవ్వుతూ టాటా చెపుతోంది.

దూరం నించే ఆ దృశ్యం చూసిన కృష్ణమూర్తి ఆమె దృష్టిలో పడకుండా పక్కరోడ్లోకి స్కూటర్ మళ్లించాడు. అప్పటికింకా పూర్తిగా చీకటి పడలేదు. పట్టపగలే ఎవడితోనో కులుకుతోందన్నమాట!

కృష్ణమూర్తికి తల గిర్రున తిరిగిపోయింది.

అనుకూలవతి, సౌశీల్యవతి, తనంటే ప్రేమానురాగాలతో తలదన్నే తన భార్యకు ఉసురుపెట్టి, బయటి స్త్రీల నుంచి సుఖాన్ని ఆనందాన్ని జుర్రుకోవాలని పిచ్చి పరుగులు పెట్టిన తనకీ శాస్తి జరగాల్సిందే! ఇప్పటికైనా తన కళ్లు తెరుచుకున్నాయి. ఈ రొంపిమండి బయట పడటానికి తనకు చక్కటి అవకాశమొచ్చింది. ఒక విధంగా తన ప్రియురాళ్లే దారి చూపించారు.

వసుధ, వనజ ఇళ్లకి వెళ్లాలన్న ఆలోచనకు స్వస్తి చెప్పాడు కృష్ణమూర్తి. అక్కడ ఇంకేలాంటి దృశ్యాలు చూడవలసి వస్తుందో, ఎలాంటి డైలాగులు వినాల్సి వస్తుందోనని భయం వేసిందతనికి. విజయ ఎలాగూ తనకోసమే ఎదురు చూస్తుంటుంది.

వెంటనే తమ ఇంటికి స్కూటర్ని వేగంగా పోనిచ్చాడు.

స్కూటర్ శబ్దం విన్న రాధ ఎవరిదో అనుకున్నది మొదట. కాని, తమగేటు దగ్గరే ఆగటంతో లోపల్నుంచి తొంగి చూసింది. ఆమె హృదయం పురివిప్పిన నెమలిలా నాట్యం చేసింది. తలుపు తెరచుకొని పరుగెత్తుకొని వచ్చిగేటు తాళం తీసింది. లోనికి వచ్చాడు కృష్ణమూర్తి.

సోమవారం తప్ప మరోరోజు ఇంటికి రాని భర్త, మంగళవారం ఇంట అడుగుబెట్టడం రాధకెంతో ఆనందం కలిగించింది.

స్కూటర్ పార్క్ చేసి, తన పక్కకు చేరిన భార్య భుజం చుట్టూ ఆప్యాయంగా చేతులు వేసి లోనికి నడిపించాడు కృష్ణమూర్తి.

అతని స్పర్శకు పులకించిపోతూ అతని ముఖంలోకి చిరునవ్వుతో చూస్తూ గాల్లో తేలిపోతున్నట్లుగా అడుగులు వేసింది రాధ.

వీధి తలుపులు మూసి, రెండు చేతులతోను భార్యను గాల్లోకి లేపి బెడ్‌రూంలోకి తీసుకుపోయాడు కృష్ణమూర్తి. భార్యకు, వెలయాలుకి భేదం స్పష్టంగా కనిపించిందతనికి. తను ఆరోజు రానని తెలిసి పరాయి వ్యక్తులతో రాసక్రీడలు సాగించారు ప్రియురాళ్లు, భార్య ఆరోజు తను రానని తెలిసినా తన తలపుల్లోనే తననే స్మరించుకొంటూ ఎదురు చూస్తోంది.

''ముందు వేడినీళ్లతో స్నానం చేసిరండి. వేడివేడిగా భోజనం వడ్డిస్తాను. ఆ తర్వాత ...'' సిగ్గు ముంచుకురాగా అర్థోక్తిలోనే ఆగిపోయింది రాధ.

కృష్ణమూర్తి కదిలిపోయాడు. భార్య ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని ఆర్తిగా ప్రేమగా ఆమె కళ్లలోకి చూస్తూ ఆమె నుదిటి మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. ''రాధా... ఇక నాకు కేంపులు లేవు. వారానికి ఏడు రోజులు నిన్ను వదలి ఎక్కడికీ పోను. ఇక నుంచి మనకన్నీ వెన్నెల రాత్రులే!'' అన్నాడు.

రాధ చెవులకు వెన్నెల సోనలా, అతి మధురంగా వినిపించాయా మాటలు.